## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 10 నవంబర్ 2024 పేజీలు :4 వేల : 2.00

### మాకు మాటలు రావనుకుంటున్నారా..

## అరెస్టులకు భయపడం కేసీఆర్




**మన వార్త** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందని ఆ పార్టీ నేతల వద్ద ధీమా వ్యక్తం చేశారాయన.అదే సమయంలో రేవంత్ సర్కార్‌ను ఉద్దేశించి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారాయన. శనివారం పాలకుర్తి నియోజకవర్గ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో కేసీఆర్‌తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదు. ఏం కోల్పోయారో రాష్ట్ర ప్రజలకు తెలిసొచ్చింది. మళ్లీ ప్రభుత్వంలోకి రాబోయేది మనమే(బీఆర్ఎస్). రాబోయే ఎన్నికల్లో వంద శాతం విజయం మనదే" అని అన్నారు. అలాగే "ఈ ప్రభుత్వం వచ్చి 11 నెలలైంది. అది చేస్తాం.. ఇది చేస్తాం అని పిచ్చి మాటలు మాకు రావా?. కానీ, మేం మా మేనిఫెస్టోలోచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువగా అడగకుండానే చేశాం. ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. ప్రజలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా?సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోంది. ప్రభుత్వంలో ఉన్న వాళ్లు ఎలా మాట్లాడుతున్నారో అందరూ చూస్తున్నారు. కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది వాళ్లకు సేవ చేయడానికి. మాకు మాటలు రావనుకుంటున్నారా?. ఇవాళ మొదలుపెడితే రేపటి వరకు మాట్లాడతా. రౌడీ పంచాయితీలు చేయడం మాకూ వచ్చు. అరెస్టులకు భయపడేది లేదు" అని కాంగ్రెస్ సర్కార్‌ను, సీఎం రేవంత్‌ను ఉద్దేశించి కేసీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## మెడికల్ షాపుల్లో నిషేదిత డ్రగ్స్

## సీజ్ చేసిన డ్రగ్ కంట్రోల్ అధికారులు




**మన వార్త** తెలంగాణలో పలు చోట్ల డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు మెడికల్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అధికారులు అక్రమంగా నిల్వ చేసిన డ్రగ్స్ ను సీజ్ చేశారు.ఈ తనిఖీల్లో నిషేదిత డ్రగ్స్ కూడా సీజ్ చేసినట్లు తెలిపారు అధికారులు. పఠాన్ చెరులోని జెపి కాలనిలో ఓ మెడికల్ షాపులో లైసెన్స్ లేకుండా మెడిసిన్ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు అధికారులు. 54 రకాల మెడిసిన్స్, యాంటీ బయోటిక్, స్టైరైడ్స్, యాంటీ డయాబెటిక్, యాంటీ హైపెరిటెన్సివ్ పలు రకాల మెడిసిన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు డ్రగ్ కంట్రోల్ అధికారులు. ఈ తనిఖీల్లో మొత్తం రూ. 1.51లక్షలు విలువ చేసే డ్రగ్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు అధికారులు.ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడలో అధిక రక్త పోటుకు చికిత్స అంటూ విక్రయిస్తున్న ఆయుర్వేదిక్ మెడిసిన్ సీజ్ చేశారు అధికారులు. మెడిసిన్స్, అక్రమంగా నిల్వ ఉంచిన, లైసెన్స్ లేని మెడికల్ షాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు అధికారులు.

## తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై సబ్‌కమిటీ ఏర్పాటు




**మన వార్త** ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్.. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావును నియమించింది. సాధారణ పరిపాలనా శాఖ(జీఏడీ) ముఖ్యకార్యదర్శి ఈ క్యాబినెట్ సబ్ కమిటీ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సూచనలు చేయాల్సిందిగా కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జేఏసీ.. పలు సమస్యలను ప్రభుత్వం దఅష్టికి తెచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కరువు భత్యా (డీఏ)ల విడుదల, రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) సిఫారసుల మేరకు వేతనాల పెంపు, సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు, తదితర పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్లు వచ్చాయి. ఈ సమస్యల పరిష్కారానికి త్వరలోనే క్యాబినెట్ సబ్ కమిటీని వేస్తామంటూ అక్టోబరు 26న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, సిఫారసులు చేయాల్సిందిగా ఆదేశించింది.

### సమగ్ర సర్వేలో పాల్గొంటున్న ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు

## చుక్కలు చూపుతున్న ప్రజలు..!



**మన వార్త** తెలంగాణాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేలో పాల్గొంటున్న ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు చుక్కలు చూపుతున్నారు.సవాలక్ష యక్ష ప్రశ్నలు వేయడంతో వారు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. 9(శనివారం) నుంచి 18 వరకు జరిగే ఇంటింటి సమగ్ర సర్వేలో ఒక్కో ఎన్యూమరేటర్ 150 ఇళ్లను తిరిగి సర్వే చేస్తుండగా వారు అడిగే ప్రశ్నలకు భిన్నంగా ప్రజలు స్పందిస్తున్నట్లు ఎన్యూమరేటర్లు పేర్కొంటున్నారు. పక్క ఇల్లులు, ఆర్ సీసీ భవనాలు, పెద్ద బంగ్లాలు, కార్లు, లారీలు, ట్రాక్టర్లు ఉన్నప్పటికీ వాటి వివరాలను ఇవ్వకుండా అవన్నీ ఎందుకండీ ఏదో ఒకటిరాసుకోక అంటూ వివరాలు ఇచ్చేందుకు విముఖత ప్రదర్శిస్తున్నారని చివరకు ఆధార్ నెంబర్ ఇవ్వడానికి సైతం ఆలోచిస్తున్నట్లు ఎన్యూమరేటర్లు తమ ఒక రోజు ఇంటింటి సమగ్ర సర్వేలో ఎదురైన అనుభవాలను వెల్లడించారు. ఆస్తులు, ఆదాయ మార్గాలున్నప్పటికీ ఇంటింటి సమగ్ర సర్వేలో చివరకు ప్రజలు ఇచ్చిన సమాచారమే ఎన్యూమరేటర్లు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 9 నుంచి 18 వరకు ఎన్యూమరేషన్ ఇంటింటి సమగ్ర సర్వే, 19 నుంచి 27 వరకు డాటా ఎంట్రీ, 27 నుంచి 30 వరకు ప్రభుత్వానికి నివేదికలు అందజేయనున్నారు.

## అస్వస్థతకు గురైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..



**మన వార్త** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పృహ తప్పి పడిపోయాడు. కరీంనగర్ హుజురాబాద్లో దళిత బంధు రెండో విడత డబ్బులు విడుదల చేయాలని ధర్నాకు దిగారు.అనంతరం పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. బలవంతంగా పోలీసు వాహనంలో కుక్కి పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో స్పృహ తప్పి పడిపోయాడు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల తోపులాటలో స్పృహ తప్పి పడిపోయిన పాడి కౌశిక్ రెడ్డిని ఆస్పత్రికి తరలించారు. ప్రాణం పోయే వరకు నా దళిత బిడ్డల కోసం పోరాడుతాని కౌశిక్ రెడ్డి అన్నారు. దళిత బంధు ఎందుకు ఇవ్వరు అని అడిగితే ఈ విధంగా లాఠీ ఛార్జ్ చేస్తారా అని ఆయన ప్రశ్నించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

### మల్లారెడ్డి ఆసుపత్రిలో దారుణం

## డాక్టర్ల నిర్లక్ష్యానికి యువతి మృతి



**మన వార్త** డాక్టర్ల నిర్లక్ష్యానికి యువతి మృతి చెందిన దారుణ ఘటన మల్లారెడ్డి ఆసుపత్రిలో జరిగింది.ఘటన ప్రకారం మాధవి అనే యువతి కిడ్నీలో రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ కోసం హైదరాబాద్ లోని మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన హస్పిటల్‌లో చేరింది. వైద్యులు ఆపరేషన్ చేస్తున్న సమయంలో తీవ్ర రక్త స్రావం అవ్వడంతో ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి విషమించింది. దీనిపై బంధువులు వైద్యులను ప్రశ్నించగా.. నిజాన్ని దాచి, ఆపరేషన్ కు సమయం పడుతుందని బుకాయించే ప్రయత్నం చేశారు. దీంతో పేషంట్ బంధువులు నిజం చెప్పాలని వైద్యులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం కొద్ది సేపటికే ఆపరేషన్ వికటించి మహిళ మృతి చెందింది. అయితే వైద్యుల నిర్లక్ష్యం వల్లే మాధవికి తీవ్ర రక్త స్రావం అయ్యిందని, నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేయడం వల్లనే మాధవి మరణించిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వైద్యం కోసం వస్తే మృతదేహాన్ని చేతిలో పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని మల్లారెడ్డి ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో ఈ ఘటనపై స్పందించిన జిల్లా డీఎంహెచ్ఓ, వైద్య అధికారుల బృందం మల్లారెడ్డి ఆసుపత్రికి చేరుకొని, మాధవి మృతిపై విచారిస్తున్నారు.

# ఘనంగా గ్రామ దేవతల వార్షికోత్సవం..



**శంకరపట్నం:నవంబర్ 09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో శనివారం రోజున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామదేవతలు అయిన శ్రీ భూలక్ష్మి శ్రీ మహాలక్ష్మి (నాభి శిల) బొడ్రాయి మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలోని పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాలలో అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, శ్రీ భూలక్ష్మి, శ్రీ మహాలక్ష్మి (నాభి శిల ) బొడ్రాయి దేవతలకు అర్చకులు శ్రీ మురళీధర చార్యుల వేద మంత్రోచ్ఛరణల మధ్య అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పశువులు పంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని గ్రామ దేవతలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి దంపతులు, వంగల నారాయణరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మోతే ఎల్లారెడ్డి,పిన్ రెడ్డి రామ్ రెడ్డి,గొర్ల అనిల్ యాదవ్,దోమకొండ జయప్రకాష్, కారోబార్ సమ్మయ్యలతో గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాల్వంచలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 9 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అదేశాల మేరకు సర్కిల్ ఇన్సిపెక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో ని జయమ్మ కాలనీ వనమా కాలనీ,వికలాంగుల కాలనీలో పోలీసుల కార్డెన్ సర్చ్ కారిక్రమం నిర్వహించారు. అనుమానిత ఇళ్లల్లో డాగ్ స్క్వాడ్ తో సోదాలు చేశారు అనంతరం సరైన పత్రాలు, నంబర్ ప్లేట్ లేని 60 ద్విచక్ర వాహనాలు,2 ఆటోలను సిజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ వినయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల లో ఫ్రెండ్లీ పోలీస్,పైఅవగాన పెంపోందించేందుకె ఈ కార్డెన్ సర్చ్ నిర్వహించామని అన్నారు. గంజాయి,గుట్కా వంటి నిషేదిత మాదక ద్రవ్యల పట్ల ప్రజలకు అవగానా కల్పించారు. సైబర్ నేరరాలు,గుర్తు తెలియని వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలని అన్నారు. అత్యవసరమైతె 100 కు డైల్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కారిక్రమం లో ఎస్సై లు సుమన్,రూరల్ ఎస్సై సురేష్,ములకలపల్లి ఎస్సై,ట్రాఫిక్ ఎస్సై జీవన్ రాజ్,బూర్గంపహాడ్ ఎస్ఐ బిక్షమయ్య,పోలీసు సిబ్బంది భారీగాహోపాల్గొన్నారు.

## బిందు పల్లవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపోస్టర్ ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే

**-కూనంనేని సాంబశివరావు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 9( మన వార్తా ప్రతినిధి)**
డాక్టర్ బిందుపల్లవి మల్టీ స్పెషాలిటి అస్పత్రి లో ఆపరేషన్ రూ. 17000.కు చేస్తున్న పోస్టర్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ,కాంగ్రెస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీ మాజీ సెక్రటరీ బానోత్ కిషన్ నాయక్ ,డాక్టర్ బిందు పల్లవి,డాక్టర్ రామ్ చరణ్ నాయక్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా సమగ్ర సర్వే...




**గంభీరావుపేట నవంబర్ 9 మన వార్త ప్రతినిధి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రకారం శనివారం రోజున నిర్వహించిన ఇంటింటి సర్వే లో భాగంగా సముద్రలింగాపూర్ గ్రామంలో సర్వే ప్రారంభించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కురెళ్ళి, రామచంద్రం,నాయకులు పూజం, భూమరాజు, వేణుగోపాల్,రాజు,ఎల్లంలు పాల్గొనడం జరిగింది.

# ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి...



**శంకరవట్నం నవంబర్ 09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ఇసుక లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం కాచాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి సుధాకర్ రెడ్డి(65) అతని భార్య సుధ తో కలిసి కాచాపూర్ నుండి ఆముదాలపల్లి వైపు ఎక్సెల్ మోపెడ్ వాహనంపై వెళ్తుండగా ఇసుక లోడింగ్ కొరకు వీణవంక వైపు వస్తున్న ఇసుక లారీ ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు ప్రైవేట్ వాహనంలో కరీంనగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే సుధాకర్ రెడ్డి మరణించాడు. తీవ్ర గాయాలైన అతని భార్య సుధను ఆసుపత్రికి తరలించి చికిత్స చేపిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన ఊడెం కృష్ణారెడ్డి




**గజ్వేల్ నవంబర్ 09(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి శనివారం తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ కృష్ణారెడ్డి శాలువాతో సన్మానించగా కెసిఆర్ తిరిగి శాలువాతో ఊడెం కృష్ణారెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు.

# హనుమకొండ ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో మర్కాజి స్కూల్ జంక్షన్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ఏర్పాటు



**హనుమకొండ నవంబర్ 9(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జంక్షన్ల వద్ద సిగ్నల్ ఏర్పాటు చేయడం ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి ఆధ్వర్యంలో మర్కజి స్కూల్ మిషన్ హాస్పిటల్ కు వెళ్లే దారిలో ప్రయాణికులు సిగ్నల్ లేకుంటే నాలుగు కూడల వద్ద ప్రమాదాలు జరగడం మరియు ఉదయం పూట సాయంత్రం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది అలాగే వచ్చే పోయే వాహనాలకు ఇబ్బందికరంగా జంక్షన్ లో సిగ్నల్స్ లేకుంటే ప్రయాణికులు గజిబిజిగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి తక్షణమే హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడ కూడలి జంక్షన్లో రద్దీ ఉంటుందో అక్కడ సిగ్నల్స్ ని ఏర్పాటు చేయడానికి హనుమకొండ టౌన్ సిఐ గారు ఆధ్వర్యంలో మర్కాజి స్కూల్ జంక్షన్ వద్ద మరియు కిడ్స్ కాలేజ్ ఎక్స్ రోడ్ దగ్గర మరియు హనుమాన్ జంక్షన్ పెగడపల్లి ఎక్స్ రోడ్ డబ్బాలు దగ్గర సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే రోడ్ డివైడర్ వాహనదారులు అటు ఇటు దాటకుండా డివైడర్ మధ్యలో బోర్డ్స్ కూడా పెట్టడం జరిగింది. సీఐ సీతా రెడ్డి మరియు ఎస్ఐ కొమురయ్య , ప్రసిద్దిన్, హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్, నాగేశ్వరరావు, నవీన్, రాజు, సంతోష్ పాల్గొన్నారు.

# మొరంపల్లిబంజర గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో ధనసరినళిని



**-రాజకీయాల్లోకి అరంగేట్రం చేస్తున్న ధనసరి...**
**-సేవే లక్ష్యం- ప్రేమే మార్గం ధనసరి శ్రీను..**
**(బూర్గంపాడు/ మనవార్త, 09,నవంబర్, 24)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర మేజర్ పంచాయతీలో సర్పంచుల సందడి మొదలైంది. మద్రికుంట గ్రామానికి చెందిన ధనసరి నళిని, (భర్త ధనసరి శ్రీను) దంపతులు మంచితనానికి నిలువెత్తు నిదర్శనం. ఈకుటుంబం, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లోఅధికార కాంగ్రెస్ పార్టీ తరపున సీటు ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ హై కమాండ్ తమకు సర్పంచ్ టికెట్ ఇస్తే ఎన్నికల బరిలో ప్రత్యర్థులకు గట్టి పోటీనివ్వబోతున్నట్టు తెలిపారు. దంపతులు ఇద్దరు విద్యావంతులు కావడం మేజర్ పంచాయతీ మొరంపల్లిబంజరకు కలిసొచ్చే శుభపరిణామంగా భావిస్తున్న కాంగ్రెస్ అభిమానులు , వీరునిత్యం ప్రజల్లో ఉంటూ, పలుసేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజా సమస్యలును అడిగి తెలుసుకుంటు ప్రజా అభిప్రాయ సేకరణలో నిమగ్నులు అయ్యారు. మేజర్ పంచాయతీ మొరంపల్లిబంజర గ్రామమం రాజకీయ వ్యూహాలకు , ప్రతి వ్యూహాలకు కేంద్రం మరియు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట కావడంతో వీరికి గెలుపు తధ్యమనే చెప్పాలి. ధనసరి కుటుంబం అంటే రాజకీయాలకు పెట్టింది పేరు, అభివృద్ధి విషయంలో రాజీపడేదేలేదు అంటున్న ఈదంపతులు మేజర్ పంచాయతీలో గత కొంతకాలంగా ఎంతోమంది సర్పంచులు వచ్చారు, పోయారు. కానీ రేపు జరిగే పంచాయతీ ఎలక్షన్ లో ధనసరి నళిని రాకతో సర్పంచ్ పదవికె వన్నె తెచ్చే విధంగా 10 సంవత్సరాల ముందు కానీ వెనక కానీ చూడని అభివృద్ధిని చేసి చూపిస్తానని బావి,బావిత పౌరులకు ఆదర్శప్రాయంగా ఉంటామని ఈసందర్భంగా దంపతులుధీమా వ్యక్తం చేస్తున్నారు. నళిని మొరంపల్లి బంజర జడ్పీ.హెచ్.ఎస్. ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యను అభ్యాసించారు. నాడు విద్యలో చురుగ్గా వ్యవహరించి, నేడు రాజకీయాల్లోకి అరంగేట్రం చేస్తూ ముందుకు అడుగులు వేస్తున్నారు. ఈ రాజకీయ చదరంగంలో ఎన్ని అవరోధాలు ఎదురైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్టుతెలిపారు. ధనసరి కుటుంబం నుంచి మరో మహిళ నాయకురాలు గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో నిలబడటంతో మొరంపల్లిబంజర ప్రజలు ఆనందంతోపాటు ,గెలుపు ఖాయమని ధీమావ్యక్తం చేస్తున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే బహిష్కరించిన వెంకట్రావు పల్లె గ్రామ ప్రజలు...



**-సరిహద్దులు విషయం తేల్చేవరకు పోరాటనికి భవిష్యత్తు కార్యాచరణ..**
**ఇల్లంతకుంట నవంబర్: 09(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావు పల్లె మాజీ సర్పంచ్ అనగొని యాదగిరి గౌడ్, మంద లింగం,మాట్లాడుతూ ఉమ్మడి గొల్లపల్లి గ్రామపంచాయతీ లో భాగంగా 2018 సంవత్సరంలో నూతన గ్రామ పంచాయతీగా వెంకట్రావు పల్లె ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మా గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గాని మా గ్రామ ప్రజలకు గాని తెలవకుండా నూతన గెజిట్ అని చెప్పి గ్రామపంచాయతీలో అతికేసి చెప్పడం జరిగినది. గతంలో గొల్లపల్లి కి ఎంపిడిఓ ఇన్చార్జిగా ఉండి స్పెషల్ పాలన లో ఎమ్మార్వో రెండు గ్రామపంచాయతీలకు గొల్లపల్లి వెంకట్రావుపల్లె కు ఇన్చార్జిగా ఉండి ఇప్పుడు కొత్తగా గెజిట్ వచ్చిందని చెప్పడం జరిగిందన్నారు. యధావిధిగా 2018లో గ్రామపంచాయతీ ఏర్పడిన సరిహద్దుల విధముగా ఉండాలని పాత గెజిట్ ప్రకారమే ఓటర్ లిస్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. 2018 సంవత్సరం ప్రకారం నూతన ఓటర్ జాబితా మరియు రెవెన్యూ సరిహద్దులు నిర్ణయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ మరియు మండల తహసీల్దార్,ఎంపిడిఓ అధికారులతో పాటు శాసన సభ్యుల దృష్టికి తీసుకెళ్లటం జరిగింది అన్నారు. గతంలోని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు వెంకట్రావు పల్లె గ్రామ ప్రజలకు అన్యాయం చేసి సరిహద్దులు మార్చి వారి రాజకీయ లబ్ధి కోసం ప్రజాప్రతినిధులు అధికారులను వారికి అనుగుణంగా మార్చుకొని మా గ్రామాన్ని ఆందోళనలో ముచ్చారన్నారు. గత ప్రభుత్వ%శీ% లో చేసిన తప్పు ప్రస్తుత ప్రభుత్వం చెయ్యద్దు అని ప్రజా పాలనలో భాగంగా మా గ్రామానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం. మా గ్రామానికి న్యాయం జరిగేంత వరకు మేము పోరాడుతం అని సమగ్ర కుటుంబ సర్వే ను గ్రామ ప్రజలు అన్ని కులస్తుల వారు సంతకాలు చేసి బహిష్కరిస్తూ గ్రామ పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేయటం జరిగింది. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయమని అన్నారు. లేని యెడల భవిషత్తు కార్యాచరణ రూపోదించుకొని గ్రామంలో ధర్నాలు,రాస్తారోకో,ఆమరణ నిరహార దీక్షలకు సిద్ధం అవుతమ్మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువత తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉంటా : బి.టి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బెంద్రం తిరుపతిరెడ్డి



**ఇల్లంతకుంట నవంబర్: 09 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని కందికట్కూర్,రహీంఖాన్ పేట,ఇల్లంతకుంట,ముస్కాన్ పేట గ్రామాలలో ఆకస్మికంగ మరణించిన కుటుంబాలను పరామర్శించిన బెంద్రం తిరుపతి రెడ్డి. ఇల్లంతకుంటలో దుర్శెట్టి లింగవ్వ,ముస్కాన్ పేట లో మాజీ ఎంపీటీసీ సావనపెల్లి రాజెల్లయ్య,రహీంఖన్ పేట లో అంతగిరి లింగవ్వ,కందికట్కూర్ లో వెలిచాల సుధాకర్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కిలోల బియ్యం బస్తాలు బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి. పేదలకు ఏ కష్టం వచ్చిన ఆపదవచ్చిన ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సేవాప్రతినిధులు భూమల్ల ప్రశాంత్,జంగిటి అజయ్,ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,గడ్డిల శ్రీనివాస్,సైరా ప్రశాంత్,బిగుళ్ల వెంకటేష్,వెలిచాల మనోహర్,రజినీకాంత్,శ్రీనివాస్,మహేష్,విగ్నేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితురాలికి రాణే మైత్రి అసోసియేషన్ చిరు ఆర్థిక సహాయం



**గజ్వేల్ నవంబర్ 09(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఇటీవల రిమ్మనగూడ గ్రామానికి చెందిన మదారి– పద్మ దంపతుల కుమార్తె చంద్రకళ గజ్వేల్ లోని ప్రభుత్వ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పని ముగించుకుని ఇంటికి వెళుతున్న సందర్భంలో రిమ్మనగూడ గ్రామ రోడ్డు పై కారు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ప్రజ్ఞాపూర్ లోని యశస్వి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు చికిత్స కోసం ఖర్చు ఎక్కువగా అవుతుందని వైద్యులు తెలిపినారు వారు నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న రాణే మైత్రి అసోసియేషన్ సభ్యులు బండ్ల స్వామి, కాల్వ రవికుమార్ గార్లు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు రాణే మైత్రి అసోసియేషన్ తరపున ఆరువేల రూపాయల చిరు ఆర్థిక సహాయం అందించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కుటుంబానికి మానవతవాదులు, ప్రభుత్వం తరపున సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరినారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి




**–తహసిల్దార్: భాస్కర్**

**శంకరపట్నం,నవంబర్ 09 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసిల్దార్ బత్తుల భాస్కర్ కోరారు. శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో శని,ఆదివారం రెండు రోజులు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అన్ని పోలింగ్ సెంటర్లలో బిఎల్వో లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం,ఆర్,ఐ బాలకిషన్,బిఎల్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భార్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం



**జగిత్యాల, నవంబర్ 09 (మన వార్తా ప్రతినిధి సాకేత)** మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దివంగత మాజీ ఎమ్మెల్యే, అడ్వకేట్ కొమిరెడ్డి రాములు సతీమణి కొమిరెడ్డి జ్యోతి అనారోగ్యంతో బెంగళూరులోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. జ్యోతి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## దోపిడి ముఠాను అరెస్టు చేసిన కెయు పోలీసులు



**–24వేల నగదు, 3 సెల్ ఫోన్లు, ఒక ఆటో స్వాధీనం**

**హసన్ పర్తి నవంబర్ 9(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా రాంనగర్ కు చెందిన గోదారి శేఖర్,భూపాలపల్లి జిల్లా లక్ష్మి నగర్ కు చెందిన దుర్గం రాజయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మయ్య అనే ముగ్గురు దారి దోపిడి ముఠా సభ్యులను శనివారం కాకతీయ యూనివర్సిటీ పోలీస్ లు అరెస్ట్ చేశారు. గోదారి శేఖర్ అనే వ్యక్తి ఆటో నడుపుకొని జీవిస్తున్నాడు. కుటుంబ పోషణకు, జల్సాలకు సరిపోనందున ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఆటో నడుపుచుండగా తనకు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద పరకాలకు చెందిన లక్ష్మీ అనే మహిళ పరిచయం కాగా ఆమెకు వెయ్యి రూపాయలు ఇచ్చి ఆమెను తీసుకువెళ్లి ఆమె ఐడి కార్డు పెట్టి ఆమె పేరున ఒక ఎయిర్టెల్ సిమ్,ఒక జియో సిమ్ తీసుకొని వాటితో జోడి డాట్ కామ్ లో లక్ష్మీ అనే పేరుతో ఒక ప్రొఫైల్ క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నాడు. వీరు చేసే మోసం లో శ్రీనివాస్ అనే వ్యక్తి చిక్కుకున్నాడు. శేఖర్ చేసే మోసాలలో తన బంధువు దుర్గం రాజయ్యను రాజయ్య వాళ్ళ సొంత అన్నయ్య దుర్గం లక్ష్మయ్య ను కూడా ఉపయోగించుకున్నాడు. శేఖర్ చెప్పినట్టుగా రాజయ్య శ్రీనివాస్ ను కోమటిపల్లి రైల్వే గేటు అవతల నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లారు. శ్రీనివాస్ వద్ద బలవంతంగా బెదిరించి 24,000/- వసూలు చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో గోపాల్పూర్ జంక్షన్ వద్ద కే యూ సి ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో పట్టుకొని వారి వద్ద నుండి సెల్ ఫోన్లు మరియు 24,000/- నగదును స్వాధీనం చేసుకున్నారు ఇట్టి కేసుని తొందరగా చేదించిన కేయూసీ ఇన్స్పెక్టర్ రవి కుమార్ ను మరియు ఎస్సైలు రవీందర్ ప్రవీణ్ కుమార్, క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు నరసింహారావు అహ్మద్ పాషా కానిస్టేబుల్ రవి ప్రసాద్ లను హన్మకొండ ఏ సి పి దేవేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## మహబూబాబాద్ జిల్లాలో రైలు ప్రమాదం..

# పట్టాలు తప్పిన గూడ్స్ ట్రైన్




తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. డోర్నకల్ రైల్వే జంక్షన్ సమీపంలోని ఖమ్మం భద్రాచలం బైపాస్?లో ప్రమాదవశాత్తూ గూడ్స్ పట్టాలు తప్పడంతో బోగీలు చెల్లాచెదురయ్యాయి. కొన్ని బోగీలు పట్టాల నుండి పక్కకు ఒరిగాయి. ప్రమాదానికి గురి అయిన గూడ్స్ రైలు బొగ్గు లోడు కోసం భద్రాచలం వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గూడ్స్ పట్టాలు తప్పిన విషయం తెలుసుకున్న అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ఘటన స్థలంలో రైల్వే అధికారులు, సిబ్బంది సహయక చర్యలు చేపట్టారు. ట్రాక్ మీద అడ్డంగా ఉన్న బోగీలను పక్కకు తొలగించారు. యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టారు. గూడ్స్ పట్టాలు తప్పడంతో ఈ రూట్?లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గూడ్స్ రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ భూములు కాపాడాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**–మాజీ భాజపా నాయకులు ఆకుల సతీష్...**

**–కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ఆగం పాండు...**

**నిజాంపేట్, నవంబర్ 9(మాన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు తూము మరియు నాలా ఆక్రమించుకొని సమీపంలో ప్రభుత్వ స్థలం 400 గజాలు(ఎస్4-ఎస్ 5) ఆక్రమించుకొని, "ఆకృతి నిర్మాణ" సంస్థ చేస్తున్న కబ్జా స్థలాన్ని కాపాడాలని మరియు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం లో వినతి పత్రం అందజేస్తున్న మాజీ భాజపా నాయకులు ఆకుల సతీష్ మరియు కాంగ్రెస్ పార్టి కార్పొరేటర్ అగం పాండు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకృతి కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ అప్రోచ్ రోడ్డు లేకుండా హెచ్ఎండిఏ నుండి అక్రమ అనుమతులు పొందడమే కాకుండా, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న స్థలం కాపాడాలని ఆక్రమణ చేసిన సంస్థ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆకృతి కన్స్ట్రక్షన్ కి రోడ్డు కోసం ప్రభుత్వ స్థలం కేటాయించొద్దని, చెరువు తూము నాలాను కాపాడి రక్షించి ప్రజావసరాలకు వినియోగించాలని డిప్యూటి తహసిల్దార్ ప్రభుదాస్కును వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు ముదిరాజ్. వివిధ పార్టీల నాయకులు నిజాంపేట్ కార్పొరేషన్ స్థానికులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన వాసవి వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం



**జగిత్యాల,నవంబర్ 09 ( మనవార్తా ప్రతినిధి సాకేత)** జగిత్యాల లోని వాసవి వెల్ఫేర్ సొసైటీలో నూతనంగా కార్యవర్గం ఏర్పాటు జరిగింది. ఇందులో అధ్యక్షునిగా పల్లెర్ల రాజు, గౌరవ అధ్యక్షులుగా చకినం కిషన్, ముఖ్య సలహాదారులుగా శంకర్, లింగం లు నూతన కార్యవర్గ సభ్యులు నియమించబడ్డారు. నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో కార్యవర్గం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గనికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కార్యవర్గం ద్వారా వాసవి వెల్ఫేర్ సొసైటీలో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. వాసవి వెల్ఫేర్ సొసైటీ నూతనకీ తన వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ బోడ్ల జగదీష్,ప్రసాద్, కిరణ్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## గేమ్ ఛేంజర్' మూవీ నుంచి తాజాగా టీజర్ రిలీజ్




**మన వార్త** అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'గేమ్ ఛేంజర్' మూవీ నుంచి తాజాగా టీజర్ రిలీజ్ అయింది. మొత్తానికి మూడేళ్లుగా ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నా మెగా ఫ్యాన్స్ కు ఈరోజు అసలైన ట్రీట్ వచ్చేసింది. మరి ఈ టీజర్ ఎలా ఉంది? టీజర్ లోని విశేషాలు ఏంటి?విజనరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా పొలిటికల్ ఎంటర్టైనర్ 'గేమ్ ఛేంజర్'. ప్రముఖ టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే ఎస్జే సూర్య, సునీల్, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రెండు పాటలు, పలు పోస్టర్స్ రిలీజ్ కాగా సినిమాపై అంచనాలను పెంచేశాయి. అలాగే నిన్న రాత్రి 'గేమ్ ఛేంజర్'కు సంబంధించిన చిన్న ప్రోమోను రిలీజ్ చేసి మరింత క్యూరియాసిటీని పెంచారు మేకర్స్. ఇక ఈరోజు టీజర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా లక్నోలో జరుగుతున్న సంగతి తెలిసిందే. నిర్మాత దిల్ రాజు ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ లో నవంబర్ 9న జరగబోతుందని అనౌన్స్ చేసినప్పటి నుంచి సోషల్ మీడియాలో 'గేమ్ ఛేంజర్' ట్రెండింగ్ లో ఉంది. దానికి తగ్గట్టుగానే తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. చెప్పినట్టుగానే మేకర్స్ శనివారం సాయంత్రం 6 గంటలకు టీజర్ ను రిలీజ్ చేశారు. టీజర్ లో శంకర్ మార్క్ భారీ విజువల్స్ కనిపించాయి. ఆఖర్లో 'అయాం అన్ప్రిడిక్టబుల్' అంటూ రామ్ చరణ్ కొత్త తరహా బాడీ లాంగ్వేజ్లో చెప్పే డైలాగ్ టీజర్కు హైలెట్. అలాగే బ్యాక్గ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఉంది. తమన్ అందించిన మ్యూజిక్ ఈ టీజర్ లో మెయిన్ హైలెట్ అని చెప్పొచ్చు. అదిరిపోయే యాక్షన్ సీన్స్ తో పాటు ఈ సినిమాలో రామ్ చరణ్ స్టైలిష్ గా కనిపించబోతున్నాడని టీజర్ ద్వారా వెల్లడించారు. టీజర్ చూస్తుంటే థియేటర్లలో ఈ సినిమా దుమ్మురేపడం ఖాయం అనిపిస్తోంది. కాగా టీజర్ లాంచ్ ఈవెంట్ లో భాగంగా 'గేమ్ ఛేంజర్' చిత్ర బృందం అంతా లక్నోకు వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా టీజర్ ని తెలుగు లో దిల్ రాజు యూట్యూబ్ ఛానల్లో, తమిళ్ లో సరిగమ తమిళ్ ఛానల్లో, హిందీలో జీ స్టూడియోస్ ఛానల్లో రిలీజ్ చేశారు. కాగా 'గేమ్ ఛేంజర్' పాన్ ఇండియా మూవీగా జనవరి 10న భారీ ఎత్తున థియేటర్లలోకి రాబోతోంది. ఇక టీజర్ తో మొదలైన ప్రమోషన్ కార్యక్రమాలు జనవరి దాకా జోరుగా నడవబోతున్నాయి. ఈ ఈవెంట్ తర్వాత అమెరికా డల్లాస్ లో ఓ భారీ ఈవెంట్ ను నిర్వహించబోతున్నారు. అలాగే జనవరి మొదటి వారంలో ఏపీ తెలంగాణలో కూడా ఇలాంటి ఈవెంట్ ఉంటుంది. అయితే జనవరి మొదటి వారంలో 'గేమ్ ఛేంజర్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండొచ్చు.